# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

బుధవారం 09 07 2025

సంపుటి 1 సంచిక 70

పేజీలు : 03

UDYAM / TS-09-0148996


# పరవళ్లు తొక్కుతూ సాగర్ వైపు..



## శ్రీశైలం జలాశయం క్రస్ట్ గేట్లు ఎత్తివేత..

**దశ, శ్రీశైలం:** :శ్రీశైలం జలాశయం క్రస్ట్ గేట్లను ఎత్తివేశారు. దాంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ నాగార్జునసాగర్ వైపుకు పరుగులు తీస్తున్నది. ఏపీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆనకట్టపై కృష్ణమ్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కృష్ణమ్మకు పసుపు, కుంకుమ, చీరసారెలను సమర్పించారు. ఆ తర్వాత ఆనకట్టపై 6, 7, 8, 11 గేట్ల ద్వారా లాంచనప్రాయంగా నీటిని విడుదల చేశారు. అంతకు ముందు సీఎం శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారలను దర్శించుకున్నారు. సీఎం వెంట పలువురు మంత్రులు, అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఉన్నారు.కృష్ణానదీ పరివాహక ప్రాంతంతో పాటు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జలాశయానికి వరద పోటెత్తుతున్నది. సుంకేశుల, జురాల నుంచి 1.70లక్షల క్యూసెక్కులకరుపైగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882 అడుగుల మేర నీరు ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం కుడి, ఎడమ జల విద్యుదుత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది.



# సవాల్ విసిరి తప్పించుకున్నవెందుకు?




- సవాల్ విసిరి తప్పించుకున్నవెందుకు?
- *సీఎం రేవంత్‌ను ప్రశ్నించిన కేటీఆర్
- *సీఎం రాకుంటే మంత్రులు వచ్చినా చర్చకు సిద్ధం.. ఇప్పుడు కాకుంటే ఇంకెప్పుడైనా రెడీ
- అసెంబ్లీకైనా వస్తం..కానీ మైక్ కట్ చేయద్దు
- ముఖ్యమంత్రి ఒప్పకొంటే ఆయన చాలెంజ్‌ను స్వీకరిస్తాం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**దశ, హైదరాబాద్:** 'సీఎం రేవంత్‌రెడ్డి..రైతు సమస్యలపై చర్చిద్దాం రమ్మంటే తొక ముడిచి తప్పించుకొని ఢిల్లీకి పారిపోయినవెందుకు? అయినా సవాల్ విసరడం.. బురదజల్లడం.. పారిపోవడం నీకు మొదటి నుంచి అలవాటే, నువ్వు రాకుంటే నీ మంత్రినైనా పంపు చర్చకు సిద్ధం..' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మంగళవారం రైతు సమస్యలపై చర్చించేందుకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు వెళ్లే ముందు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.ముఖ్య మంత్రి ముచ్చటపడితే తాను చర్చకు సిద్ధమయ్యాయని కేటీఆర్ స్పష్టం చేశారు. గతంలో ఎన్నోసార్లు సవాల్ విసిరి తప్పించుకుపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 'కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ

..మిగతా 2వ పేజీలో →

## సికింద్రాబాద్ కోర్టుకు బాంబు బెదిరింపు




సికింద్రాబాద్ సివిల్ కోర్టుకు బాంబ్ బెదిరింపు ఈ మెయిల్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బాంబు సమాచారం రావడంతో న్యాయవాదులు హుటాహుటిన కోర్టు నుండి బయటకు వచ్చారు. కోర్టులో తనిఖీలు చేపట్టారు. చివరికి బాంబు లేదని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**దశ, సికింద్రాబాద్**

## తమిళనాడులో స్కూల్ వ్యాన్‌ను ఢీకొట్టిన రైలు



తమిళనాడులోని కడలూర్ సమీపంలో ఈ ఉదయం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సెమ్మన్కుప్పం రైల్వే క్రాసింగ్ వద్ద పాఠశాల విద్యార్థులతో వెళుతున్న వ్యాన్ను రైలు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు.

**దశ, చెన్నై**

## ఏసీబీకి చిక్కిన స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్



నాంపల్లి గగన్ విహార్ లో మంగళవారం ఏసీబీ రైడ్స్ నిర్వహించారు . ఓ కంపెనీ కు సంబందించిన జిఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి 8 వేలు డిమాండ్ చేసిన మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ అఫిసర్ సుధ నాంపల్లి లోని కార్యాలయంలో లంచం తీసుకుంటుండంగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు .

**దశ, హైదరాబాద్**

## బీఆర్ఎస్ తో టీడీపీ చెట్టా పట్టాల్...?

తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అత్యంత కీలకంగా మారింది. మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ గెలుపు కోసం అన్ని రకాల వ్యూహాలను అమలు చేస్తున్నాయి. ఎవరు గెలిస్తే వారికి ప్రజామోదం లభిస్తోందన్న ప్రచారం జరుగుతోంది. అందుకే ఆరు నూరైనా జూబ్లిహిల్స్‌లో గెలవాలన్న పట్టుదలగా అన్ని పార్టీలు ఉన్నాయి.

**దశ, హైద్రాబాద్**



## కెసిఆర్ ను కలిసిన మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి

**దశ, ఇబ్రహీం పట్నం :** తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ ని రాష్ట్ర బి ఆర్ ఎస్ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరామర్శ చేసిన అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఫార్మాసిటీ అంశం, రైతుల సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు , పార్టీ పరిస్థితులపై కేసీఆర్ తో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశాన్ని గొప్ప గౌరవంగా భావించినట్లు బంటి పేర్కొన్నారు.

# యూరియాను సకాలంలో సరఫరా చేయాలి

### కేంద్రమంత్రి జేపీ నడ్డాకు సీఎం రేవంత్ రెడ్డి వినతి

**దశ, హైద్రాబాద్**



తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్ జూన్ మధ్య రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం, వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్న సమయంలో యూరియా సరఫరా కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రికి వివరించారు. జులై నెలకు సంబంధించి దేశీయంగా ఉత్పత్తయిన యూరియా 63 వేల మెట్రిక్ టన్నులు, విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా 97 వేల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని వివరిస్తూ వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే, తెలంగాణకు దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను పెంచాలని ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేశారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని, వాటి సంఖ్య కూడా పెంచాలని కోరారు. కేంద్ర మంత్రి గారితో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి , ఎంపీలు డాక్టర్ మల్లు రవి , చామల కిరణ్ కుమార్ రెడ్డి తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



**దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా పంజాగుట్ట చౌరస్తా లో వైఎస్ ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్,ఎమ్మెల్సీ బలమురి వెంకట్, సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు, కాంగ్రెస్ నేతలు కేవీపీ రామచంద్రరావు, అంజన్ కుమార్ యాదవ్, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య తదితరులు .**

-(దశ, హైద్రాబాద్ )

## రాష్ట్రంలో సదరన్ సిలికాన్ సంస్థ

**దశ, హైదరాబాద్:** త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో సదరన్ సిలికాన్ సంస్థను నెలకొల్పి సెమి కండక్టర్ల ఉత్పత్తిని ప్రారంభిస్తామని ఆ సంస్థ డైరెక్టర్లు హర్ష్ మాలు, తాహెర్ అలీ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిరిధరి ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్నర్ అంజిరెడ్డి తో కలిసి వివరాలు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా సెమీ కండక్టర్లకు డిమాండ్ ఉందని ఎలక్ట్రానిక్ పరికరాల్లో విస్తృతంగా ఉపయోగించే సెమీ కండక్టర్లకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని అన్నారు. సెమీ కండక్టర్ల తయారీకి ఉపయోగించే ముడి సరుకును (పలుగు రాళ్లను) (క్వార్ట్జ్) దిగుమతి చేసుకుంటున్న చైనా ప్రాసెస్ చేసి వివిధ దేశాలకు అత్యధిక ధరలకు విక్రయిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలోనే నేరుగా సెమీ కండక్టర్లను ఉత్పత్తి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

## 'తప్పడు ప్రచారం చేస్తే నాశనమైపోతావు కేటీఆర్'



**దశ, ములుగు:** తప్పుడు ప్రచారం చేస్తే నాశనమైపోతావు కేటీఆర్ అంటూ ఫైర్ మంత్రి సీతక్క అయ్యారు. చిల్లర రాజకీయాలు మానండి నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వివరించండి. కేటీఆర్ మీ చెల్లి నీ మీద దుమ్మెత్తి పోస్తుంది.. ఆమె సంగతి ఏందో చూడు . నాతో పెట్టుకుంటే నీకు వచ్చేది ఏం లేదు. నీలాగా కుల బలము తన బలము అహంకార బలము నా వద్ద లేదు. నాకెవరూ లేరు. ఉన్న అన్న కూడా ఉద్యమంలో చనిపోయాడు. నాకు నియోజకవర్గమే నాకు అండ. ములుగు ప్రజలు దీవిస్తే మంత్రిని అయ్యానని అన్నారు. నువ్వు నిర్వహించిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కు నేను మంత్రయితే కేటీఆర్ తట్టుకోవట్లేదు. అభివృద్ధికి అందరూ సహకరించండి. మీరు శాంతియుత ధర్నా చేసుకుంటామని చెప్పి మంత్రుల కాన్వాయ్ ని అడ్డుకునే ప్రయత్నం ఎందుకు చేశారు . మీకు రాజకీయ డ్రామాలు తప్ప.. బాధిత కుటుంబాలను ఆదుకునే సోయి లేదని అన్నారు.




## చరిత్రలో ఈ రోజు

**1875:** బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ స్థాపించబడింది.
**1918:** భారతీయ తత్వవేత్త ఉప్పులూరి గోపాలకృష్ణ మూర్తి జననం (మ.2007).
**1920:** భారత కమ్యూనిష్టు పార్టీ నేత తమ్మారెడ్డి సత్యనారాయణ జననం.
**1925:** భారతీయ సినిమా దర్శకుడు, నిర్మాత, నటుడు గురుదత్ జననం (మ.1964).
**1927:** తెలుగు సినిమా నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు జననం (మ.2010).
**1938:** తెలుగు రచయిత, గ్రంథాలయ స్థాపకుడు కూరెళ్ల విఠలాచార్య జననం.
**1966:** శాస్త్రీయ సంగీత, సినీ గాయకుడు ఉన్ని కృష్ణన్ జననం. (చిత్రంలో)
**1969:** భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు వెంకటపతి రాజు జననం.
**1969:** భారత వన్యప్రాణి బోర్డు, పులిని జాతీయ జంతువుగా ప్రకటించింది.



# భార్య వేధింపులకు మరొకరు బలి



**దశ, హైదరాబాద్:** భార్య వేదింపులకు మరో నవ వరుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివాహం జరిగి నెల రోజులు గడవకముందే హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎదిగిన కొడుకు మృతి చెందడంతో అతని తల్లి కన్నీరుమున్నీరుగా విలపించింది. కోడలు, ఆమె తరపు బంధువుల వేధింపుల కారణంగానే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి సోదరి, తల్లి, స్నేహితులు ఆరోపించారు. ఈ షాకింగ్ ఘటన హైదరాబాద్‌లోని లేక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతుడి సంతోష్ సోదరి భారతి, తల్లి మంగమ్మ, స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం..మృతుడి సంతోష్ సోదరి భారతి మాట్లాడుతూ.. నా తమ్ముడు సంతోష్ భార్య ఆమె తరపు బంధువులు వేధింపులు పెట్టడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. గత నెల మే 9న రామంతపూర్ కు చెందిన శారదతో వివాహం చేశాము. శారదకు గైనిక్ సమస్యలు ఉన్న విషయం మాకు చెప్పకుండా పెళ్లి చేశారని, సమస్యలు ఉన్నట్లు తమకు ఎందుకు చెప్పలేదని శారదను ఆమె కుటుంబ సభ్యులను నిలదీశాని తెలిపారు. దీంతో నా తమ్ముడు సంతోష్‌ని శారద, ఆమె మేనమామలు, తల్లి, తమ్ముడు మానసికంగా వేదించారు. దీంతో జులై 4న శారద ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మరసటి రోజు నా తమ్ముడు సంతోష్ ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు.మేము నాచారం పోలీసులకు మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చాం.మరసటి రోజు హుస్సేన్ సాగర్‌లో ఆత్మహత్య చేసుకున్నట్లు లేక్ పోలీసులు తెలిపారు. నా తమ్ముడి ఆత్మహత్యకు కారణమైన శారదాను ఆమె కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలంటూ మృతుడి సంతోష్ సోదరి భారతి, తల్లి మంగమ్మ డిమాండ్ చేస్తున్నారు.



# మహిళల మెడలో గొలుసుల చోరీ

**దశ, హయత్ నగర్:** అడ్రస్ కావాలంటూ బైక్ పై వచ్చి వృద్ధురాలని అడ్డగించి మెడలోని గొలుసు లాక్కొని వెళ్లిన ఘటన మంగళవారం సాయంత్రం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోహెడ గ్రామం స్వగృహ కాలనీకి చెందిన పసుల నర్సమ్మ (65) తన కుమారుని ఇంటికి నడుచుకుంటూ వెళుతుండగా మార్గమధ్యలో బైక్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఇబ్రహీంపట్నం కి దారి ఎక్కడ అంటూ సంభాషిస్తున్న సమయంలోనే ఒకటిన్నర తులాల బరువు ఉన్న బంగారు పుస్తెలతాడు గొలుసును లాక్కొని పారిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### కప్ప పహాడ్ గ్రామంలో...

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్ప పహాడ్ గ్రామంలో నడుచుకుంటూ వెళ్తున్న బూడిద పద్మమ్మ (58) మహిళ మెడలో నుంచి నాలుగు తులాల బంగారు గొలుసు గుర్తుతెలియని దుండగుడు ఎత్తుకెళ్లారు . ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



యాచారం మండలం లోని కొత్తపల్లి, తక్కెళ్ళపల్లి, నందివనపర్తి, నజ్దిక్ సింగారం, అయ్యవారి గూడెం, యాచారం గ్రామాల్లో మంగళవారం సుమారు 1 కోటి 79 లక్షల రూపాయల వ్యయం తో పలు అభివృద్ధి పనులకు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

(దశ, ఇబ్రహీంపట్నం )

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

## మన్సూరాబాద్ చౌరస్తాలో వైఎస్సార్ విగ్రహావిష్కరణ

**దశ, ఎల్బీనగర్ :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్సార్ రాష్ట్రానికి, ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని టీ పీసీసీ కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మన్సూరాబాద్ వైఎస్ఆర్ చౌరస్తాలో ( కామినేని హాస్పిటల్ ) ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహన్ని మంగళవారం ఆవిష్కరించారు. టీ పీసీసీ కార్యదర్శి శ్రీ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ తదితరులు విగ్రహాన్ని ఆవిష్కరించి, వైఎస్సార్ కు నివాళులర్పించారు. కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్‌దేవాలయం మాజీ చైర్ పర్సన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ పన్యాల జైపాల్ రెడ్డి, నాయకులు ఎండీ జానిమియా, కందికంటి శ్రీధర్ గౌడ్, మొకిల్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజాసేవకు తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసివారిలో వైఎస్సార్ అగ్రగణ్యులని కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి కొనియాడారు. రామకృష్ణాపురం డివిజన్ లోని చిత్రలేఅవుట్ లో వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి



నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, ఖిల్లా మైసమ్మ చైర్మన్ సురేశ్, నాయకులు ముస్కు అంజిరెడ్డి, రాజు నాయక్, లింగస్వామి గౌడ్, పగడాల ఎల్లయ్య, కిరణ్, శ్రీశైలం, రామకృష్ణ గౌడ్, పెద్దపూర సైదులు, ప్రేమ నాయక్, సందీప్, నబి, శ్రీనివాస్ గుప్తా, మహమ్మద్, నర్సింహచారి, పటేల్, షఫి, అనుదీప్, సమ్మద్, జగన్నాథం, చందు, సూరి, వెంకటేష్ గౌడ్, సలీం, విప్లవ రెడ్డి, నాను, సుజాత రెడ్డి, మాధవి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండ షీ టీమ్స్

### రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



**దశ, ఎల్బీనగర్:** మహిళలకు రాచకొండ షీ టీమ్స్ అండగా, రక్షణగా ఉంటాయని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. 15 రోజుల్లో 185 మంది పోకిరీలను షీ టీమ్స్ పోలీసులు పెట్టుకున్నారని చెప్పారు. బాలికలు, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సీపీ సుధీర్ బాబు సూచించారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు మంగళవారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలు, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 185 (మేజర్స్139 ,మైనర్స్46 ) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వీరికి ఎల్బీనగర్ లోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసులో కౌన్సిలర్లు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల తేదీ 16 నుంచి 30వ తేదీ వరకు 215 పిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఫోన్ల ద్వారా వేధించినవి 37, సోషల్ మీడియా ద్వారా ద్వారా వేధించినవి79 , నేరుగా వేధించినవి - 99 ఉన్నాయి. వాటిలో క్రిమినల్ కేసులు9, పెట్టి కేసులు105, మరియు 78 మందికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి.ఉషారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషారాణి, ఇన్స్ స్పెక్టర్లు ఎం.ముని, జె.హనుమంతు, జి.అంజయ్య, అడ్మిన్ ఎస్సై రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# గురుపౌర్ణమికి ఘనంగా ఏర్పాట్లు



**దశ, ఎల్బీనగర్:** దక్షిణ షిరిడిగా పేరుగాంచిన దిల్ సుఖ్ నగర్ సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని సాయిబాబా దేవాలయ అధ్యక్షుడు శ్యాం కుమార్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. 36 సంవత్సరాలుగా దిల్ సుఖ్ నగర్ సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమిని వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. 9 నుంచి 11వ తేదీ వరకు గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. సరూర్ నగర్ సీఐ సైదిరెడ్డి గురుపౌర్ణమి సంబంధించిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.

## 11న కర్మన్ ఘాట్ హుండీ లెక్కింపు

**దశ, ఎల్బీనగర్ :** కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన హుండీలను 11వ తేదీన దేవాదాయశాఖ అధికారి పర్యవేక్షణలో భక్తుల సమక్షమంలో హుండీలను లెక్కిస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో ఆలయ ఈవో లావణ్య తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్, సభ్యుడు, భక్తులు హాజరుకావాలని కోరారు.

# సవాల్ విసిరి తప్పించుకున్నవెందుకు?

మొదటి పేజీ తరువాయి

సన్యాసం తీసుకుంటానని సవాల్ చేసి ఆరు నెలలు తిరగకముందే మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేస్తివి.. హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంట అంటివి.. అందుకే నువ్వు మాట మీద నిలబడే మనిషిని కాదు కాబట్టే నీ కోరిక మేరకు కొడంగల్‌లోనైనా, కొండారెడ్డిపల్లిలోనైనా, నీ జూబ్లీహిల్స్ ప్యాలెస్లోనైనా.. అంబేద్కర్ చౌరస్తాలోనైనా, చివరికి అసెంబ్లీలోనైనా చర్చకు సిద్ధమని చెప్పినం.. కాదుపోదూ అంటే తటస్థ వేదిక అయినా ప్రెస్‌క్లబ్‌కు మేమే వస్తమని చెప్పినం.. జూలై 8న 11 గంటలకు రమ్మని అడిగినం.. వ్వు తప్పించుకపోతవని తెలుసు.. నీకు బేషజాలు తప్పా బేసిన్ల గురించి తెలియదని మూడు రోజుల టైమిచ్చినం.. అంటూ దెప్పిపొడిచారు. రేవంత్ సవాల్‌ను స్వీకరించి మొన్ననే ప్రెస్‌క్లబ్‌ను బుక్ చేశామని తెలిపారు. ఈ రోజూ సీఎం విసిరిన సవాల్‌ను స్వీకరించి కొడంగల్‌లో రైతుబంధు అందని 670 మంది రైతుల జాబితాతో సహా, రుణమాఫీ కానీ రైతుల వివరాలు, రానీ బోనస్, రైతు శ్రేయస్సుకు సంబంధించిన ప్రతి అంశంపై విస్తారంగా చర్చించేందుకు మా నాయకత్వం మొత్తం రైతు సమస్యలపై అధికారికంగా సమాచారం తీసుకొన్నామని స్పష్టం చేశారు.

### ఈ రోజు కాకుంటే ఇంకే రోజైనా..

ముఖ్యమంత్రి మాటమీద నిలబడి చర్చకు వస్తే మంచిదన్నారు. ఒకవేళ ఈ రోజు వీలుకాకుంటే మరోరోజైనా తాము వచ్చేందుకు రెడీగా ఉన్నామని కుండబద్ధలుకొట్టారు. మీరు చెప్పిన సమయం, తేదీ నాడే రెడీగా ఉంటామని స్పష్టం చేశారు. ఏనాడు చర్చకు వచ్చినా రైతులకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, మరోసారి సవాల్ విసురుతున్నామని పేర్కొన్నారు.

### చేతగాకుంటే తప్పుకొని..

అసెంబ్లీ సమావేశాలు నిర్వహించమని స్పీకర్‌కు కేసీఆర్ లేఖ రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరడం వింతగా ఉన్నదని ఎద్దేవా చేశారు. ‘మరీ కేసీఆరే అసెంబ్లీ పెట్టమని, కేసీఆరే ముందు చెప్పాలని, అన్ని నిర్ణయాలు ఆయననే చేయమంటే సీఎంగా రేవంత్‌రెడ్డి ఎందుకు? మీరు కదా ఆరు గ్యారెంటీలు, 420 హామీలిచ్చింది.. అమలు చేయాల్సిన బాధ్యతమీపైలేదా? అని ప్రశ్నించారు. ఒక వేళ పాలన చేయడానికి చేతగాకుంటే తప్పుకొని కేసీఆర్‌కు అప్పగిస్తే అప్పుడు ఏం జేయాలో అది చేసి చూపెడతామని స్పష్టం చేశారు .



# ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు

**దశ, హుజురాబాద్ :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఇల్లందకుంట మండలంలో ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలేరామారావు, కనుమల్ల సంపత్, కనుమల్ల రామకృష్ణ, బుర్ర రమేష్, గంగారం మహేష్, మారేపల్లి ప్రశాంత్, పెద్దిశివకుమార్, ధర్మకర్తలు గుడిశాల పరమేశ్వర్, కోరుమిండ్ల చిరంజీవి, మూడెత్తుల మల్లేష్, బొమ్మ శ్రీనివాస్, ఎడ్ల కృష్ణ రెడ్డి, కార్మికుల రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు మీస రాజయ్య తదితరులు పాల్గొన్నారు




# ‘జాగృతి అభ్యుదయ’ వన మహోత్సవం

**దశ, ఎల్బీనగర్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జాగృతి అభ్యుదయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు భావన శ్రీనివాస్, జీహెచ్ఎంసీ స్వచ్ఛ భారత్ మిషన్ ప్రాజెక్టు ఆఫీసర్ యశశ్రీ అన్నారు. జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో కొత్తపేటలోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ లో మంగళవారం వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కొత్తపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. జీహెచ్ఎంసీ స్వచ్ఛ భారత్ మిషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ యశశ్రీ మాట్లాడుతూ... ప్రాణవాయువు కొరత రాకుండా ఉండాలంటే చెట్లను పెంచడం ఒక్కటే మార్గమన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు దరిచేరవని తెలిపారు. ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువుల వాడకం మానేసి తిరిగి వాడుకునే వస్తువులను మాత్రమే వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఇస్మాయిల్ గురూజీ, జాగృతి అభ్యుదయ సంఘం సభ్యులు గోపాల్ దాస్, రాము, జీవనది ఫౌండేషన్ ప్రతినిధి లక్ష్మీదుర్గ, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న, టీచర్లు అనిత, శోభన్ బాబు, స్వచ్ఛ భారత్ టీం మెంబర్ జయశ్రీ, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**దశ, ఎల్బీనగర్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఎంజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని అందజేశారు. బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ ఎన్జీవోస్ కాలనీ లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో టీడీపీ నాయకుడు గద్దె విజయ్ నేత సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, స్కేల్స్, బిస్కెట్స్, అల్పాహారం తినడానికి కావాల్సిన స్టీల్ ప్లేట్స్ అందజేశారు. కార్యక్రమంలో సామాజిక వేత్త శ్రీదేవి, రేటినేని వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు, ఉపాధ్యాయులు జయమ్మ, నాగరాజు, ప్రసన్న, సురేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..

03
బుధవారం
9-7-2025
WWW.
DASHANEWS
.COM

## సమ్మెను జయప్రదం చేయండి :ఆందోజు రవీంద్ర చారి



**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** నేడు నిర్వహించబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, రావి నారాయణరెడ్డి కాలనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. నేడు నిర్వహించబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలిపారు.


అలాగే కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26,000 అమలు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్ పి ఎస్, యుపిఎస్ ల ను రద్దు చేయాలి, స్కీన్ వర్కర్స్ కి కనీస వేతనం ఈ ఎస్ఐ, పి ఎఫ్, గ్రాటిట్యూటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలి కోరారు.

## సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎస్పీ రోహిత్ రాజు



**దశ, భద్రాద్రి కొత్తగూడెం :** వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఎస్పీ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీతో పాటు అధికారులు సిబ్బంది మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, సీఐ శివ ప్రసాద్, ఎస్సైలు పురుషోత్తం, విజయ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మెకు దూరంగా ఉండండి
### కార్మికులకు సింగరేణి డైరెక్టర్లు పిలుపు



**దశ భద్రాద్రి కొత్తగూడెం :** కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో నేడు దేశ వ్యాప్తంగా తలపెట్టిన ఒకరోజు సార్వత్రిక సమ్మెకు సింగరేణి ఉద్యోగులు కార్మికులు దూరంగా ఉండాలని బొగ్గు ఉత్పత్తి రవాణా కొరకు ఎటువంటి ఆటంకం కలుగ కుండా చర్యలను తీసుకోవాలని డైరెక్టర్ కే.వెంకటేశ్వర్లు డైరెక్టర్(పా)గౌతమ్ పొట్రులు అన్నారు.

మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జూలై 9వ తేదీన ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చాయని అయితే ఈ సమ్మెలో పాల్గొనవద్దని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డైరెక్టర్ కే.వెంకటేశ్వర్లు డైరెక్టర్(పా)గౌతమ్ పొట్రుతో పాటు జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మి నారాయణ అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తో టీడీపీ చెట్టా పట్టాల్?




**దశ,హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అత్యంత కీలకంగా మారింది. మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ గెలుపు కోసం అన్ని రకాల వ్యూహాలను అమలు చేస్తున్నాయి. మూడు పార్టీలకూ ఉపఎన్నిక అత్యంత కీలకమే. ఎవరు గెలిస్తే వారికి ప్రజామోదం లభిస్తోందన్న ప్రచారం జరుగుతోంది. అందుకే ఆరు నూరైనా జూబ్లిహిల్స్‌లో గెలవాలన్న పట్టుదలగా అన్ని పార్టీలు ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీకి జూబ్లిహిల్స్ ఉపఎన్నిక అత్యంత ప్రతిష్టాత్మకం. ఇది ఆ పార్టీకి సిట్టింగ్ సీటు. ఇప్పటికే సిట్టింగ్ సీటు కంటోన్మెంట్ ను ఆ పార్టీ కోల్పోయింది. ఇప్పుడు జూబిహిల్స్ కోల్పోతే .. ఇప్పటికే ఆ పార్టీ పరిస్థితి డెడ్ అయిందని అది మరో సారి నిరూపితం అయిందని కాంగ్రెస్ నేతలు ఎగతాళి చేయడం ప్రారంభిస్తారు. అందుకే జూబ్లిహిల్స్ ఉపఎన్నికను కేసీఆర్ సీరియస్ గా తీసుకున్నారు. మాగంటి గోపీనాథ్ మొదట తెలుగుదేశం పార్టీ తరపున గెలిచారు. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి టీడీపీలో ఉన్న ఆయన.. 2014లో పోటీ చేసే అవకాశాన్ని పొందారు. విజయం సాధించారు. ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాల్లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మరో రెండు సార్లు గెలిచారు. అయితే ఈ రెండు సార్లు గెలుపులో ఆయనకు టీడీపీ సానుభూతిపరుల సపోర్టు బాగా ఉపయోగపడింది. అయితే మజ్లిస్ పార్టీ మద్దతు కూడా ఉపయోగపడింది.

### టీడీపీ సహకారం కోరిన బీఆర్ఎస్?

గతంలో మాగంటి గోపీనాథ్ కోసం.. టీడీపీ సానుభూతిపరులు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఉంటారని. ఈ సారి ఎవరు అభ్యర్థి అయినా బీఆర్ఎస్ కు ఓటు వేయరన్న ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో మజ్లిస్ పార్టీ కూడా బీఆర్ఎస్ పార్టీకి దూరం అయింది. ఈ క్రమంలో టీడీపీ మద్దుత కోసం కేసీఆర్ ప్రయత్నించారని కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి ఆరోపణలు చేశారు. ఓ ప్రైవేటు కార్యక్రమంలో లోకేష్ హాజరయినప్పుడు.. కేటీఆర్ కూడా వెళ్లారని.. అక్కడ అర గంట సేపు చర్చలు జరిపారని అంటున్నారు. మొత్తం రెండు సార్లు సమావేశం జరిగిందని అంటున్నారు. మాగంటి గోపీనాథ్ కుటుంబసభ్యులకే టిక్కెట్ ఇస్తామని.. టీడీపీ తరపున సహకరించాలని కోరినట్లుగా చెబుతున్నారు. అయితే ఈ అంశంపై బీఆర్ఎస్ వర్గాల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఖండించడం కూడా చేయలేదు. ఈ అంశంపై స్పందిస్తే ఇంకా ఎక్కువ ప్రచారం జరుగుతుందన్న ఉద్దేశంతో సైలెంట్ గా ఉన్నారని అంటున్నారు. అయితే అంతర్గతంగా మాత్రం.. జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో టీడీపీ ప్రభావం ఏమి ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. టీడీపీకి ఎంత మద్దతు ఉంటుదో వైసీపీకీ అంతే ఉంటుందని తమ పార్టీకి ఎప్పుడూ వైసీపీ మద్దతుగానే ఉంటుందని గుర్తు చేస్తున్నారు. లోకేష్ ను మద్దతు అడిగే పరిస్థితి రాదని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ వర్గాలు కూడా ఇంకా స్పందించలేదు.

## 4 పార్టీలకు ఉపఎన్నిక పరీక్ష

తెలంగాణ కాంగ్రెస్ కు నిజంగా ఇది అగ్ని పరీక్ష. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ కు అనివార్యంగా ఉండాలి. లేకపోతే పార్టీ నాయకత్వంపై అసంతృప్తులు మరింత పెరుగుతాయి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఆరు నెలల్లోనే జరుగుతుంది. మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే గతంలో సిట్టింగ్ శాసనసభ్యుడు మరణిస్తే ఉప ఎన్నికలో ఏకగ్రీవం కావడం సంప్రదాయంగా వస్తుంది. కానీ కంటోన్మెంట్ ఉప ఎన్నిక తర్వాత అది తెలంగాణలో కనిపించడ లేదు. 2023లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నిక ఏకగ్రీవం కాలేదు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ లు పోటీ చేశాయి. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణేశ్ విజయం సాధించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ మూడు పార్టీలూ పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కాబట్టి ఎటూ ఆ పార్టీ తమ అభ్యర్థిని బరిలో దింపుతుంది. అలాగే బీజేపీ కూడా ఖచ్చితంగా తన పార్టీ నుంచి అభ్యర్థిని పోటీకి దింపుతుంది. ఇక కాంగ్రెస్ కూడా అధికారంలో ఉండటంతో ఖచ్చితంగా తన అభ్యర్థిని గెలిపించుకునే దిశగా ప్రయత్నిస్తుంది. అయితే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సంపన్నులు ఎక్కువగా ఉన్నట్లే పేద, మధ్య తరగతి ప్రజలు కూడా ఎక్కువగా ఉన్నారు. అందుకే ఈ నియోజకవర్గంలో గెలుపోటములను అంచనా వేయలేం. ఎందుకంటే రాష్ట్రంలో పరిస్థితులను బట్టి ఈ నియోజకవర్గ ప్రజలు వెళ్లే అవకాశాలున్నాయి.కొనసాగుతున్న సహాయక చర్యలు మైనారిటీలూ ఎక్కువే... జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో మైనారిటీల సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ఇక్కడ మైనారిటీ వర్గాలే కాకుండా ఉన్నతస్థాయి వర్గాల ప్రజలు కూడా అధికంగానే ఉండటం, కమ్మ, రెడ్డి సామాజికవర్గాలతో పాటు మిగిలిన కులాల వారు కూడా అధికంగా ఉండటంతో కాంగ్రెస్ తమకుకు అనుకూలం ఉంటుందని భావిస్తున్నారు. మరొక వైపు ప్రస్తుతం ఎంఐఎం కాంగ్రెస్ కు పరోక్షంగా మిత్రపక్షంగా ఉంది. ఎంఐఎం సహకారం కనుక కాంగ్రెస్ నేరుగా తీసుకుంటే ఇక్కడ గెలుపు కాంగ్రెస్ కు నల్లేరు మీద నడకే అవుతుంది. అదే సమయంలో ఎంఐఎం కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునే వీలుంది. ఎంఐఎం గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కు మద్దతుదారుగా ఉండటంతో ఆ ఓట్లు బీఆర్ఎస్ కు పోలయ్యాయి. ఇప్పుడు కాంగ్రెస్ కు సపోర్టుగా ఉండటంతో ఏం జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. బీజేపీని కూడా తక్కువగా అంచనా వేయడానికి లేదు. మోదీ ప్రభావంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొంత పట్టు సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఖచ్చితంగా జూబ్లీహిల్స్ గెలవాలని ఆదేశించి వెళ్లారు. అదే సమయంలో ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ఇది రెఫరండంగా కూడా పార్టీ హైకమాండ్ చూసే అవకాశముంది. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరును జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో బేరీజు వేసుకునేందుకు పార్టీ అధినాయకత్వానికి ఒక అవకాశం దొరుకుతుంది. అందుకే రాష్ట్ర నాయకత్వానికి అంటే ఇటు పీసీసీ చీఫ్, అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఒకసవాల్ అని చెప్పక తప్పదు.

## పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత: కలెక్టర్ జితేష్ పాటిల్




**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** పిల్లల సంరక్షణ మన అందరి భాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. జిల్లా బాలల సంరక్షణ యూనిట్ సమావేశాన్ని మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్ ఇటుక బట్టీలుషాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని సూచించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రంకి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరులో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి జిల్లా స్థాయి మండల గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు సీసీ కెమెరాల ఏర్పాటు

## ‘నేటి నుండి మెగా ఆధార్ క్యాంపు’

దశ, భద్రాద్రి కొత్తగూడెం : ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9, 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయంలో ఈ క్యాంపులు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆధార్ క్యాంపులకు విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సందేహాలు ఆధార్ కార్డుల సవరణకు తగిన సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రత్యేకంగా 5, 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 05 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని నవీకరణకు లేదా సవరణకు అవసరమైన పత్రాలను తీసుకువచ్చి తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## భద్రాచలం ఆలయ ఈవోపై దాడి..

**దశ, ఖమ్మం:** భద్రాచలం శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానం ఆలయ భూముల్లోని అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన కార్యనిర్వహణాధికారి (ఈవో) రమా దేవిపై కొందరు గ్రామస్థులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఆమె స్పృహ తప్పి పడిపోవడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. వెంటనే స్పందించిన ఆలయ సిబ్బంది ఆమెను భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పురుషోత్తపట్నం గ్రామంలో భద్రాద్రి రామాలయానికి చెందిన సుమారు 889.50 ఎకరాల భూమి ఉంది. ఈ భూములను దేవస్థానానికి అప్పగించాలని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే, కొందరు వ్యక్తులు కోర్టు ఉత్తర్వులను ఖాతరు చేయకుండా ఆ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. సమాచారం అందుకున్న ఈవో రమాదేవి, ఇతర ఆలయ సిబ్బందితో కలిసి మంగళవారం ఆ ప్రాంతానికి చేరుకుని నిర్మాణాలను అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే ఆక్రమణదారులకు, ఆలయ సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ తోపులాటలోనే ఈవో రమాదేవిపై దాడి జరిగింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆలయ భూముల పరిరక్షణకు వెళ్లిన మహిళా అధికారిపై దాడి జరగడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు ప్రముఖుల చరిత్రను వివరించాలి : ప్రభు దయాల్



**దశ, భద్రాద్రి కొత్తగూడెం :** విద్యార్థులకు దేశ ప్రముఖుల చరిత్రను వివరించాలని వారు మరింత చదువుల్లో రాణించగలుగుతారని మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ పేర్కొన్నారు. కొత్తగూడెం మండలంలోగల సకల ప్రభుత్వ పాఠశాలలకు దేశ ప్రముఖులతో కూడిన పటాన్ని మంగళవారం డాక్టర్ ప్రభుదయాల్ అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు దేశ ప్రముఖులు చేసిన సేవలను వారి ఉన్నత వ్యక్తిత్వాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ దేశభక్తి భావాలతో పాటు జాతీయ సమైక్యత విలువలను పెంపొందించాలని కోరారు. సదరు చిత్ర మాలికలో సూక్తులను చదువుతోపాటు సంస్కారం భావ సమైక్యత జాతీయ భావాలను పెంపొందించాలన్నారు. వారం వారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మహాత్ములు మహానుభావులు చేసిన గొప్ప సేవను వారి మూర్తిమత్వ లక్షణాలను వివరిస్తూ ఈ విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు, సిఆర్పిలు ఎంఆర్సిసి సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాల ఆకస్మిక తనిఖీ



**దశ, భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ మంగళవారం పడమటి నర్సాపురంలోని అశ్రమ గర్ల్స్ హైస్కూల్ పోస్టుమెట్రిక్ గిరిజన బాలికల వసతిగృహం వేపలగడ్డలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారంను అందిచడంతో పాటు నాణ్యమైన విద్య మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. వసతి గృహంలోని తరగతి గదులు కిచెన్ రూం స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు.